మంజు కవిత్వం

# అక్షరాల సాక్షిగా...

# నేను ఓడిపోలేదు



# ఇదిగో కవితల క్రమం


| | | | |
|---|---|---|---|
| అనుబంధపు ఆనవాళ్ళై | ...23 | ఎదురు చూపుల నిరీక్షణ | ...47 |
| గెలుపోటముల రెక్కలు ఎక్కడో | ...24 | ఆ అహాన్ని ఎలా ఆపేది? | ...48 |
| అదో అద్భుతాల నిలయం | ...25 | కోరికెందుకో నీకు | ...49 |
| ఏమిటో మరి ఈ వింత | ...26 | ఈ పయనం ఎక్కడికో..! | ...50 |
| ఈ అక్షరాల.. | ...27 | నా మది సవ్వడి | ...51 |
| నన్ను నే వదిలేసుకున్నా... | ...28 | ఏకాంతంలో నాకు నేనుగా... | ...52 |
| మౌన సమీరాలు | ...29 | మాట ఇచ్చిన మలయమారుతానికి | ...53 |
| జ్ఞాపకాలు | ...30 | మన కోసం మనం | ...54 |
| నేను ఒక ఇసుకరేణువునే... | ...31 | మౌనంగా రోదిస్తున్న... | ...55 |
| మంచుకురిసే వేళ... | ...32 | చివరికి మిగిలే మిథునం | ...56 |
| అంతర్ముఖంలో... | ...33 | గీతా బోధకుడు | ...57 |
| కడుపులో దాచుకుంది అమ్మలా | ...34 | నీ ప్రేమ కోసమేనని | ...58 |
| ఈ జీవితాన్ని అర్పిస్తున్నా | ...35 | రంగుల జ్ఞాపికలు | ...59 |
| కథే ఇది | ...36 | నవరత్నాల రాజసాన్ని | ...60 |
| అంతరంగాలు | ...37 | ఈ ప్రయాణం | ...61 |
| కలగా మిగిలింది నా నువ్వే | ...38 | అమృతమూర్తి | ...62 |
| ఎక్కడో కొన్ని మాత్రమే | ...39 | నిశ్శబ్దానికేం తెలుసు? | ...63 |
| వేద సారాల సారాంశం | ...40 | రాతిరి తెరలో... | ...64 |
| కరిగేదెన్నడో... | ...41 | ఈ జన్మకి... | ...65 |
| సున్నితంగా | ...42 | నీకోసం వేలసార్లు మరణించి.. | ...66 |
| వాయిదా వేస్తూనే... | ...43 | అందమైన ని(వి)షాదం | ...67 |
| నా అక్షరాలు | ...44 | విన్నవించా చిన్నకోరిక | ...68 |
| మళ్ళీ తిరిగొచ్చేనా...! | ...45 | ఓ వీర జవానుల్లారా | ...69 |
| నీ చెలిమి కోసం | ...46 | నీకెలా తెలుసు బంగారూ! | ...70 |

| | | | |
|---|---|---|---|
| ఓ కన్నీటిచుక్క | ...72 | ముగింపు ఎక్కడ...! | ...100 |
| అంతర్మథనం | ...73 | కలకంఠి కలలు | ...101 |
| అనుకోని అతిథిలా... | ...74 | నాలో నీవుగా... | ...102 |
| మౌనసాక్షిగా | ...75 | ఆత్మనివేదనావలోకం | ...103 |
| మాతృభూమికి | ...76 | కన్నీటి కలశాలు | ...104 |
| వర్ణాలు | ...77 | కాలాన్నే వదిలి వేశానని... | ...105 |
| ఒంటరి నక్షత్రం | ...78 | అవగతం కావడం లేదు.... | ...106 |
| మనిద్దరికే సొంతమైనదని... | ...79 | ఎటూ కాకుండా చేస్తున్నాయి | ...107 |
| వింతైన జీవిత సత్యం ఇది | ...80 | మరో జన్మగా... | ...108 |
| త్రిశూలనాదం | ...81 | వన్నెల సంతకాల... | ...109 |
| మెరిసేదెన్నడో... | ...82 | నే పుట్టినరోజు కూడా గుర్తు... | ...110 |
| అడగాలని... | ...83 | అర్థం లేని బంధాన్ని... | ...111 |
| ఇలా ఉండమంది | ...84 | నీ చెంతకు చేరగా... | ...112 |
| మనం అంటే..? | ...85 | అసంపూర్తి ఆకారాలు | ...113 |
| నేనైపోయానంటే... | ...86 | ఏ తావుల సేరిందో | ...114 |
| రాలిపోతున్న చిన్నతనం | ...87 | సేద దీరినవెందుకో... | ...115 |
| జగతి సిగలోని... | ...88 | నీ రాకతో... | ...116 |
| రెప్పపడిన మలి సంతకాలు | ...89 | ఆనంద కావ్యాలు | ...117 |
| నీలోని... | ...90 | ఎలా చెప్పి నమ్మించను? | ...118 |
| నయవంచన విలాసాలు | ...91 | ఆహ్వానించే మనసు కోసం.. | ...119 |
| మారదు లోకం ఆగదు కాలం | ...92 | మనసు జార్చిన కన్నీటి కావ్యం | ...120 |
| స్నేహ సమీరమా... | ...93 | జీవితమే లేని స్త్రీ మూర్తి | ...121 |
| మరలా పలకరిస్తా... | ...94 | మనిషి ఘర్షణ-మనసు.... | ...122 |
| నిత్యమైన ఆత్మసత్యం | ...95 | ఓ మౌనం పగిలింది | ....123 |
| నాకు నచ్చినట్టుగా... | ...96 | ఇలా ఉండిపోనీ... | ...124 |
| అంతిమ విజయసోపానం | ...97 | ఓ మరీచిక | ...125 |
| రుధిర సౌధం | ...98 | హృది రాగాలుగా | ...126 |
| తెలియని సంగతి | ...99 | మనసు ఆంతర్యం | ...127 |

| | |
|---|---|
| యోగం | ...128 |
| అ గమనం | ...129 |
| యాంత్రికత | ...130 |
| సంతోషం సన్యాసం తీసుకుంది | ...131 |
| రాలి పడింది వెన్నెల కెరటం | ...132 |
| రేపటిని వద్దంటూ... | ...133 |
| జ్ఞాపకాలు వెళ్ళిపోతున్నాయి | ...134 |
| మది అలజడి | ...135 |
| నిలిచిపోయిన... | ...136 |
| అసలైన అమ్మకోసం | ...137 |
| ఇలా ఉండిపోయా | ...138 |
| అపుడపుడు | ...139 |
| కన్నీటి నిజాలుగా... | ...140 |
| రెప్పచాటు స్వప్నంగా... | ...141 |
| నువ్వు నెగ్గిన ఆ క్షణం | ...142 |
| మనసు కావ్యం | ...143 |
| మనకి మనమే మిగిలేది | ...144 |
| అక్షరాన్ని అమ్ముకుంటున్నానా | ...145 |
| నీకెలా చెప్పను? | ...146 |
| అంకెల గారడీలే | ...148 |
| నా వాళ్ళెవరు? | ...149 |
| నేను-నువ్వు | ...150 |
| చక్రం | ...151 |
| ఎక్కడి నుంచి ఎక్కడికో... | ...152 |
| చెప్పాలని ఉంది..గుండె... | ...153 |
| నువ్వే...నువ్వే... | ...154 |
| స్వప్నమో కాదో... | ...155 |
| కాలం గాయపడింది | ...156 |
| అనుకోనిది | ...157 |
| వేదన | ...158 |

## గెలుపోటముల రెక్కలు ఎక్కడో...!!

ఆగిన మెదడు పోరాటం
అలసిన గుప్పెడు గుండె ఆరాటం
ఎద సవ్వడి మరచిన క్షణం
మౌన పోరాటాల మధ్యన
అంతులేని నిశబ్దాల నడుమ నలిగిన
తెలియని ఘడియలు కోరిన విశ్రాంతి జీవితమేమో
ఆశ నిరాశల ఆరాటంలో
మరో మనసు చేసిన చలనానికి
కదలికలు అందుకున్న కొత్త హృదయం
కాలాన్ని శాసించిన ధన్వంతరి
దైవానికి ఎదురొడ్డి చేసిన జీవన్మరణ యుద్ధంలో
గెలుపోటముల రెక్కలు ఎక్కడో...!!

## ఈ అక్షరాల...

గుండె గొంతునెవరో గుప్పిట పట్టి
జ్ఞాపకాలను కాల్చేసిన ఆనవాళ్ళు
మనసుని పిండేస్తుంటే....
ప్రతిక్షణం వెంటపడి తరుముతూ
బంధాలను అదిలించి దారి మళ్ళించి
ఆశను ఎరగా వేస్తూ...
అనుబంధాలను మరో చోటుకి బదలాయించి
ఆత్మీయతకు అగ్గిపుల్లతో వెలిగించిన మంటలలో
హృదయపు నెగడు మండుతూ....
సగం ఎండిన వేపచెట్టు నీడలో సేదదీరుతూ
గతించిన జీవితం రాల్చిన కన్నీటి చుక్కల చెమ్మలో
కనిపించని మలయ సమీరం...
చుక్కల లెక్కల్లా తేలని బాంధవ్యాలు ఎన్నున్నా
వేసారిన మదికి ఊరట అందించే చెలిమి
ఈ అక్షరాల ఆత్మ బంధమైంది....!!

## అంతర్ముఖంలో...

మూసుకున్న ఆ రెప్పల మాటున
ఒలుకుతున్న భావాల ఒరవడి
జారుతున్న కన్నీటికి సాక్ష్యం
మది మౌనానికి వేదికగా
రూపుదిద్దుకుంటున్న అక్షరాలు
చిలుకుతున్న సంకేతాలు
అంతర్యుద్ధాన్ని అవలోకిస్తూ
ఋణ శేషాలను లెక్కలు వేస్తూ
బంధాల బాధ్యతల అంతర్నేత్రాలు
వెలుగులు వేసారిపోతూ
చీకటి సామ్రాజ్యానికి పట్టం కడితే
కొడిగడుతున్న దీపపు అవశేషాలు
అంతర్ముఖంలో ఆలోచిస్తూ
జీవన్మరణ యుద్ధానికి సన్నద్ధమైన
కాయపు అంతిమ ఘడియలు
అస్పష్టమైన ఆకృతుల
ఆనవాళ్ళలో చేరుతూ జన్మరాహిత్యంలో
ప్రేమ సాన్నిహిత్యానికై పరుగులు...!!

## అంతరంగాలు

భావానికి భాష అలంకారమైతే
ఆత్మాలంకారానికి వేదిక అంతరంగం
పరిణితుల పరిధులు దాటి ప్రవహించే
ప్రవాహా ఉత్తుంగ భావనగా తరంగం
అనుభూతుల నివేదన ఆత్మావలోచన
ఎల్లలెరుగని ఊహా సామ్రాజ్యానికి పట్టమహిషి
మదిలోని అంతరాలందించే సాధన యోగం
అంతర్ముఖాన్ని చూపించే మనసు అద్దం
గతానికి వర్తమానానికి మధ్యన వారధిగా
వాస్తవాన్ని శాసిస్తూ కాలంతో పాటుగా
గతంలో పయనించే అంతులేని అనుబంధాల
అద్భుతాల జ్ఞాపకాల జలధి ఈ అంతరంగం....!!

## సున్నితంగా....

సైకత రేణువునే అనుకున్నా
పరమాత్మలోని అణువులోని
పరమాణువు కన్నా విస్ఫోటనాన్ని
సృష్టించగల నైపుణ్యం నాలో దాగుందని
ప్రపంచాన్ని మొత్తాన్ని అరచేతిలో
చూడగల మేధాశక్తి నా సొంతమని
వాయువేగంతో పోటిపడే మనో నైపుణ్యం
నా మౌన తరంగమని తారాడుతున్న
తారంగాల తాండవాన్ని
చిద్విలాసంగా చూస్తున్న విధాత...
ఎందుకో కోపంగా నలిపేస్తున్నాడు
జాలి లేకుండా అనుకోకుండా గాలివాటుకి దారి తప్పి
ఎటు చేరాలో తెలియక
తన కంటిలో పడిన అతి చిన్న ఇసుక రేణువుని
నలిగిన నలుసైన ఆ రేణువే కన్నీటిధారలో
జారిన అశ్రుకణంగా భువిపై వాలిన
సాగర తీరాన్ని ముద్దాడిన చెలిమిని
వదలలేక అనుబంధాన్ని పెనవేసుకున్న
తీరం అలల తాకిడికి మైమరచి
అందమైన ఉషోదయ సాయంత్రాలుగా
అందరిని మురిపిస్తూ ఆ విరించినే
సవాలు చేసింది సున్నితంగా..!

## నా అక్షరాలు

నా అక్షరాలు
నాతో స్నేహం చేసే నా నేస్తాలు
నా అక్షరాలు
నాలో నన్ను పంచుకునే బంధాలు
నా అక్షరాలు
నే దాచుకునే విలువైన జ్ఞాపకాలు
నా అక్షరాలు
నే పెంచుకునే అనుబంధాలకు సాక్ష్యాలు
నా అక్షరాలు
నన్ను నాకు చూపే నా అంతర్నేత్రాలు
నా అక్షరాలు
నాతో ఆడుకునే అందమైన ఏకాంతాలు
నా అక్షరాలు
నాతోనే ఉండే విచిత్రపు ఒంటరి నక్షత్రాలు
నా అక్షరాలు
నన్ను దాయలేని దాపరికాల భావాలు
నా అక్షరాలు
నే మలచిన మనసు మౌనగానాలు
నా అక్షరాలు
నాకే సొంతమైన నా ఆనందాలకు నిలయాలు
నా అక్షరాలు
నా జీవిత గమనానికి రూపాలు
నా అక్షరాలు
అటు ఇటు వెరసి నేనే అని నాకు తెలిపిన
దాఖలాలు...!!

## ఎదురుచూపుల నిరీక్షణ

చీకటిలో చిరు దీపపు వెలుగు
చూపించు వేల తారల జిలుగులు
మనసులో నిలచిన చివురంత ఆశ
జీవితపు చివరి అంచుల వరకు
ఆనందాన్ని అందుకోవాలన్న ఆరాటం
మనసు మౌన అలజడిని మార్చుతూ
పయనాన్ని గమనాన్ని గమకాలుగా
జగాన గెలవాలన్న కొండంత కోరిక
నచ్చిన నెచ్చెలి మెచ్చుకోవాలన్న తపన
గుండెల్లో నింపుకున్న అలుపు ఆరాటాన్ని
అందని ఆకాశాన్ని హద్దుగా చేసుకుని
మబ్బులు కమ్మిన మేఘపు వెలుగును
కటిక చీకటిని చీల్చుకుని వచ్చే తుషారాన్ని
తమకంగా తడిమే ఆ మలయ సమీరపు
తడిని తాకి పులకరించిన తనువులోని
మనసు మకరందం అందుకున్న ఆర్తిలోని
అనుబంధపు పోరాటం గెలుపు కోసం
నిరంతరం సమస్యల చిరునవ్వులతో
చెలిమిని పంచుకుంటూ సాగే
సరిగమల సంగతుల సాహిత్య విన్యాసాల
అటు ఇటు ఎటూ పడిపోకుండా
క్రమపద్ధతిలో సాగే నృత్య తరంగాల
జీవిత నాటక చదరంగంలో పావులమై
విజయం కోసం నిచ్చెనల ఆసరాతో
ఎదగాలన్న కొండంత ఆశను
నింపుకుని ఎదురుచూపుల నిరీక్షణ...!!

## మనకోసం మనం

ఏమో మనసు అంతర్లోకాన్ని అడిగి చూశా
ఎక్కడైనా ఓ చిన్న అనుబంధం మిగిలిందేమో అని...
ఎక్కడా కనపడని భావాలను ఎక్కడనుంచి తేను...
కరడు కట్టిన రాతిలా మారిన ఈ రంగు రాళ్ళ మాయలో
స్వచ్ఛమైన స్ఫటికంలా మెరిసే ఆ వెలుగులు చిమ్మే
కాంతిని తట్టుకునే శక్తిని సాధించాలని దరిచేరలేని
శిధిలపు శిలలో చితికిపోయిన శకలాల శూలాలు
అనుక్షణం గుండెను చీల్చే జ్ఞాపకాలే కాని...
అందమైన శిల్పపు రూపు కనిపించదని తెలియక
ఎక్కడా దొరకక వెదికి వెదికి వేసారిన
జీవితపు ఆఖరి క్షణం వరకు ఎదురుచూపుల
నిరాశల నిట్టూర్పులే తప్ప మలయ సమీరపు జాడలే
దరిదాపుల తాకుతున్న గురుతులు అగుపించక
ఔనన్నా కాదన్నా నీతోనే బంధాన్ని పెనవేసుకున్న
ఈ జన్మకు నా ఊహల ఊసులు మరొకరికి సొంతం కాలేవని
నీకర్థమయ్యే వేళకు ఈ శ్వాస ఆగిపోతుందేమో...
ఓ జీవిత కాలపు నిరీక్షణకు సాక్ష్యంగా నీకు ఈ నా వేదన
తెలియక పోయినా దేనికోసమో ఆరాటపడుతూ
పరుగిడుతున్న ఈ మమతల పోరాటం ఓ క్షణం
మనకోసం మనం అనుకుంటే ఎలా ఉంటుందో...!!

## గీతాబోధకుడు

గోపాలుని వదనం సుందర సుమధురం
గోపికాలోలుని మురళీగానం ముల్లోకాలకు
పరవశాల ప్రియ నర్తనాల వసంత విలాసం
మన్ను తిన్న చిన్ని కన్నయ్య చూపిన మహార్లోకాలు
యశోదమ్మ చూడగా అమాయకంగా ఆటలాడిన
వెన్నదొంగ వెన్నెలాటలు వేసిన వేషాల రూపాలు
చిన్ననాటి మిత్రునికి అందించిన ఆపన్న హస్తం
చీరలు దాచిన చిలిపి పాండవ సతి మానం నిలిపి
అష్టసతుల ఆనందాలలో ఇష్ట సఖుల సరసన
ప్రేమకు ప్రతిరూపాన్ని బోధించిన పెన్నిధి
ధర్మార్ధాల కామ మోక్షాల తత్వాన్ని అందించి
కర్త కర్మలకు అతీతుడను కాదని శాపాన్ని
సంతోషంగా స్వీకరించిన గీతాబోధకుడు...!!

## ఈ జన్మకి....

చిరునవ్వు అందనంత దూరంలో
ఆకాశంలో చుక్కల్లో చేరి చూస్తోంది...
మురిపించే మువ్వల సవ్వడి వినిపించినా
మనసుకు అందడం లేదు...
రుధిరాన్ని వర్షించే కన్నీటి మేఘాలు
కమ్ముకున్న మనసు మౌనంగా రోదిస్తోంది....
ఎదలోని వెతలు కతలుగా కలసి
అందమైన అక్షరాల్లో అలసి జారిపోతున్నాయి...
చిమ్మ చీకటిలో మిణుగురుల వెలుగులో
ఎక్కడో దూరంగా ఓ వెలుగురేఖ సూఛాయగా...
మాయమైన ఆనవాలు మబ్బుల మాటుగా
తొంగి చూస్తోందేమోనని పలకరింపుల పరిచయం...
వెంట పడే నీడలో కనిపించే క్రీనీడ
వదలకుండా వెన్నాడే జ్ఞాపకాల రణగొణ సొద...
ఎక్కడో మాటుగా వెన్నెల చాటుగా
పదిలంగా దాగిన నీ గురుతుల జ్ఞాపిక....
మలయామారుతమై వాసంత సమీరమై
నను చుట్టిన అందాల హరివిల్లు ఈ జన్మకి....!!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Aksharala+Sakshiga+Nenu+Odipoledu**

* * *